అంబేడ్కర్‌కు ఘనంగా నివాళులు



సాలూరు: ఉపముఖ్యమంత్రి కార్యాలయం వద్ద అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసినివాళులు అర్పిస్తున్న ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర



పార్వతీపురం: అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరావు (ఇన్‌సెట్లో) సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ ఆనంద్



పార్వతీపురం: డీకే పట్నంలో అంబేడ్కర్ విగ్రహంవద్ద నివాళులర్పిస్తున్న గిరిజన సంఘ నాయకులు



పార్వతీపురం టౌన్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జోగారావు



సీతానగరం: చినభోగిలిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న సర్పంచ్ కె రాధ, జెడ్పీటీసీ బాబ్జీ



బలిజిపేట: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన ఎంపీపీ నాగమణి, జెడ్పీటీసీ రవికుమార్, తదితరులు



మాట్లాడుతున్న ఏపీ టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్

పార్వతీపురంటౌన్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని పార్వతీపురం నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా సంఘాలు, యువత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా ముందుగా ఆస్పత్రి రోడ్డు వద్ద గల అంబేడ్కర్ విగ్రహానికి ఉద్యోగ ఉపాధ్యాయ ప్రజా సంఘాలతో కలిసి ఎమ్మెల్యే జోగారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నియోజకవర్గం పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరితో కలిసి ప్రధాన రహదారి రెల్లి వీధి వద్ద గల అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బి.గౌరీశ్వరి, వైస్ చైర్మన్లు కొండపల్లి రుక్మిణి, యిందుపూరు గున్నేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, పార్వతీపురం ఎంపీపీ మజ్జి శోభారాణి, జెడ్పీటీసీ బలగ రేవతమ్మ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొమ్మి రమేష్, ఏఎంసీ చైర్‌పర్సన్ ఎం.భాగ్యశ్రీ, వైస్‌చైర్మన్ వి.శంకర్రావు, వైస్ ఎంపీపీ సిద్ధా జగన్నాథ రావు, వివిధ వార్డుల కౌన్సిలర్‌లు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే పార్వతీపురం నియోజకవర్గం వ్యాప్తంగా అంబేడ్కర్ జయంతిని గ్రామగ్రామాన నిర్వహించి స్థానిక నాయకులు, పెద్దలు, యువత ఘనంగా నివాళులర్పించారు.



పార్వతీపురం టౌన్: డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ చిత్రపటానికి గౌరవ వందనం చేస్తున్న అదనపు ఎస్పీ డాక్టర్ ఒ.దిలీప్ కిరణ్



మక్కువ: ఎస్.పెద్దవలస సచివాలయంలో అంబేడ్కర్ జయంతి

పార్వతీపురంలో 'జగనన్నే మా భవిష్యత్తు'

- పట్టణం, మండలంలో పర్యటించిన వైఎస్సార్‌సీపీ నాయకులు

పార్వతీపురంటౌన్: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని పార్వతీపురం పట్టణ, మండల నాయకులు నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని గ్రామాలు, పట్టణంలోని వార్డుల్లో పెద్దలతో వైఎస్సార్‌సీపీ నాయకులంతా కలిసి గడప గడపకు వెళ్లి, నేరుగా వారిని కలుసుకుని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక చేకూరిన లబ్ధిని వారికి వివరిస్తూ గత ప్రభుత్వంలో మోసపోయిన మోసగించిన విధానాన్ని విడమరిచి చెప్పి రెండు ప్రభుత్వాలకు తేడాను వివరించారు. అలాగే ప్రజా మద్దతు పుస్తకంలో పొందుపరచిన ఐదు ప్రశ్నలను అడిగి వారు అవునని సమాధానం చెప్పినట్లయితే రసీదు అందించాలని కోరారు. ప్రజల మద్దతు స్వీకరిస్తూ వారి ఇంటి గోడపై జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టిక్కర్‌ను ఫోన్‌పై స్టిక్కరును అతికించారు. మళ్లీ జగన్ పరిపాలన కావాలని రావాలని ప్రజల విశ్వసించడంతో పాటుగా ప్రజలందరూ మిస్డ్ కాల్ ఇచ్చి పూర్తిస్థాయి మద్దతు తెలిపారు.



మండలంలోని కృష్ణపల్లి గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



బర్లిలో ఇంటింటికీ తిరుగుతున్న కన్వీనర్లు, గృహసారథులు

బలిజిపేటలో..

బలిజిపేట: మండలంలోని వివిధ గ్రామాలలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. అందులో భాగంగా బర్లిలో నాయకులు, కన్వీనర్లు, గృహసారథులు ఇంటింటికీ తిరిగి జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న జగనన్నకు అందరూ అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, గృహసారథులు, కన్వీనర్లు, వలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ దంపతులకు ఘనంగా సత్కారం



మహేశ్వరరావు దంపతులను సత్కరిస్తున్న సచివాలయ ఉద్యోగులు

సీతానగరం: మండలంలోని అంటిపేట మాజీ సర్పంచ్ సిరికి మహేశ్వరరావు ఉపాధ్యాయ ఉద్యోగం పొందిన కారణంగా సర్పంచ్ పదవికి రాజీనామా చేసిన సందర్భంగా సచివాలయ ఉద్యోగులు, అభిమానులు శుక్రవారం ఘనంగా ఆయనను సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శి శశిభూషణరావు మాట్లాడుతూ సర్పంచ్‌గా ఎన్నికైన నాటి నుంచి సచివాలయ ఉద్యోగులతో ప్రజలకు సేవలు ఎలా చేయించుకోవాలో సర్పంచ్ మహేశ్వరరావు ద్వారా తెలుసుకున్నామన్నారు. సర్పంచ్‌గా ఎమ్మెల్యే అలజంగి జోగారావు అనుచరుడిగా ఉన్నా అన్నివిధాలుగా మహేశ్వరరావు ఉద్యోగులకు ఎంతో బాగా సహకరించారన్నారు.

ముఖ్యమంత్రికి రుణపడి ఉంటాం..

- 1998 డీఎస్సీ ఉపాధ్యాయులు
- ఉప ముఖ్యమంత్రిని కలిసి సత్కరించిన ఉద్యోగులు

సాలూరు: పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం 1998 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఉద్యోగాలు కల్పించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామని పలువురు అభ్యర్థులు తెలిపారు. నియామకపత్రాలు అందుకుని విధుల్లో చేరిన ఉద్యోగులు ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొరను శుక్రవారం ఆయన నివాసంలో కలసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రిని సత్కరించారు. అనంతరం రాజన్నదొర మాట్లాడుతూ, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఈ విషయమై పట్టించుకోలేదన్నారు. జగన్ మోహన్‌రెడ్డి తన పాదయాత్ర ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగాలు కల్పించారని కొనియాడారు. ముఖ్యమంత్రి నిర్ణయం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఐదు వేల మందికి, ఉమ్మడి విజయనగరంలో జిల్లాలో 489 మందికి మేలు జరిగిందని చెప్పారు. ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో విధులు నిర్వహించి విద్యారంగ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.



ఉపముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్న 1998 డీఎస్సీ ఉపాధ్యాయులు

ధన్యవాదాలు..

సాలూరు: పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం తమకు ఉద్యోగోన్నతి కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి, ఎప్పుడు తమ అభ్యున్నతికి కృషి చేసిన మంత్రి రాజన్నదొరకు వీఆర్‌ఓలుగా ఉద్యోగోన్నతి పొందిన పలువురు వీఆర్‌ఓలు ధన్యవాదాలు తెలిపారు. మంత్రి రాజన్నదొరను ఆయన స్వగృహంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

సంక్షిప్తంగా...

అవగాహన పెంపొందించాలి

సాలూరు: అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన పెంపొందించాలని ప్రముఖ వైద్యుడు బంకురు అప్పలనాయుడు అన్నారు. పట్టణంలోని అగ్నిమాపక శాఖ కార్యాలయంలో ఫైర్ ఆఫీసర్ పైడిరాజు ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సిబ్బందికి నివాళులర్పించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను ఆశీర్వదించండి

బలిజిపేట: మండలంలోని అంపావల్లిలో ఏపీ టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి రానున్న రోజుల్లో జగన్మోహన్ రెడ్డికి మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

జగనన్నకు మద్దతివ్వండి..

సాలూరు: సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి ప్రజలందరూ మద్దతివ్వాలని సచివాలయ పట్టణ కన్వీనర్, కౌన్సిలర్ గిరి రఘు పిలుపునిచ్చారు. పట్టణంలోని 22వ వార్డులో శుక్రవారం నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడి చంద్రబాబు, జగన్ మోహన్‌రెడ్డి పాలనల మధ్య వ్యత్యాసాన్ని వివరించారు. రానున్న ఎన్నికల్లో మరోసారి జగనన్నను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

మక్కువ: మండల కేంద్రంలో మజ్జిగౌరి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్సై జి.పైడిరాజు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతిఒక్కరూ సేవా దృక్పథం కలిగి ఉండాలన్నారు. పాదచారులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవనం నిర్మాణానికి స్థల పరిశీలన

సీతానగరం: మండలకేంద్రం సీతానగరంలోని సుంకరివీధిలో కమ్యూనిటీ భవనం నిర్మాణానికి మండల ఇంజినీరింగ్ అధికారులు శుక్రవారం స్థల పరిశీలన చేశారు. ఈ మేరకు సచివాలయం ఇంజినీరింగ్ సహాయకుడు సంతోష్‌కుమార్ మాట్లాడుతూ సుంకరివీధి పెద్దలు తమకు సామాజిక భవనంలేక అవస్థలు పడుతున్నామని ఎమ్మెల్యే అలజంగి జోగారావు దృష్టికి తేవడంతో కమలాతోటలో ఉన్న ప్రభుత్వ స్థలంలో సామాజిక భవనం నిర్మిస్తామని ఇచ్చిన హామీ మేరకు మండల ఇంజినీరింగ్ అధికారితో పాటు గ్రామ పెద్దల సమక్షంలో స్థల పరిశీలన చేసినట్లు చెప్పారు. సామాజిక భవనం నిర్మాణానికి సంబంధించిన విషయంపై త్వరలో నిర్ణయం తీసుకోవలసి ఉందన్నారు.

వైభవంగా అయ్యప్ప జయంతి

సీతానగరం: మండలకేంద్రంలోని అయ్యప్ప సన్నిధానంలో శుక్రవారం రాత్రి అయ్యప్ప భక్తులు, అర్చకుడు నాగరాజు శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి జయంతి వైభవంగా జరిగింది. వందలాది మంది అయ్యప్పభక్తులు ఈ సందర్భంగా స్వామికి పూజలు చేశారు.

ఘనంగా విషు ఉత్సవం

పార్వతీపురం టౌన్: పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల అయ్యప్ప స్వామి ఆలయంలో శుక్రవారం విషు ఉత్సవాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి జన్మదినాన్ని పురస్కరించుకుని ఉదయం 5 గంటల నుంచి కేరళ రాష్ట్ర సంప్రదాయం ప్రకారం ధర్మశాస్తా సేవా సంఘం ఆధ్వర్యంలో విషు ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామితో పాటు వినాయక, సుబ్రహ్మణ్య, ఆంజనేయ, సరస్వతి విగ్రహాలకు పంచామృతాభిషేకాలతో పాటు పూలాభిషేకం చేశారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు.